విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి
- కనిగిరి ప్రాంత అభివృద్ధే ధ్యేయం
- కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి 'ఉగ్ర'
- అద్దరోడ్డు నుంచి గురువాజిపేట వరకు భారీ ప్రదర్శన ర్యాలీ

విశాలాంధ్ర-కనిగిరి : వెనుకబడిన కనిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కనిగిరి మండలం గురువాజిపేటలో ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గురువాజిపేట తెదేపా నాయకులతో పాటు ప్రముఖ రియల్టర్ నాదెండ్ల తిరుపతిరావు ఆధ్వర్యంలో అద్దరోడ్డు నుంచి గురువాజీపేట వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. భారీ గజ మాలలతో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రకాశం జిల్లాను దత్తత జిల్లాగా స్వీకరించి ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. తన అన్నగారి బాటలో తాను కూడా ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కేంద్రం సాయంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చని తెలిపారు. వలసలు నివారించి ఉపాధి కల్పన కలుగుతుందని తెలిపారు. కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పదవి లేకపోయినా కనిగిరి ప్రాంతాన్ని విడిచిపెట్టి వెళ్లలేదని ప్రజాసేవ లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు, అన్నా క్యాంటీన్ వంటి వాళ్ళు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నారని తెలిపారు. కనిగిరి అభివృద్ధి కోసం తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. ఉగ్ర మాట్లాడుతూ గురువాజీపేటను అవకాశం ఉంటే మండల కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ గ్రామంలో కళాశాల ఏర్పాటుకు పాటుపడతానని తెలిపారు. వెనుకబడిన కనిగిరి అభివృద్ధి తన లక్ష్యమని తెలిపారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి సహకారంతో కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారిపేటలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 78, 79, 80 నెంబర్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పటిష్టంగా చేపట్టాలని, ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని, వేసవికాలం దృష్ట్యా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సెక్టోరల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏర్పాట్లు ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు.

ప్రజల మనిషి 'ఏలూరి'

- పదిహేనేళ్లుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు
- నియోజకవర్గంలో ఉచిత మెగా వైద్యశిబిరాలు
- కష్టం తెలిస్తే స్పందించే ఆప్తుడిగా పేరు

7లో

ప్రజల మనిషిగా ప్రజా సేవకుడిగా తన నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాంటూ భరోసా ఇచ్చి అండగా నిలుస్తున్నారు..బాపట్ల జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. గత కొన్ని రోజులుగా పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు. టీడీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా పర్చూరు ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరి ప్రజల మనిషిగా తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. - విశాలాంధ్ర , మార్టూరు

సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

బాపట్ల కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - చీరాల : సార్వత్రిక ఎన్నికలు సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత పిఓలపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, బాపట్ల కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి సోమవారం పరిశీలించారు. ఈవీఎం యంత్రాలు భద్ర పరచడానికి సిద్ధం చేస్తున్న గదుల సౌకర్యంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లాకు రానున్న ఎన్నికల పరిశీలకులు ఉండడానికి చీరాలలోని ఐటిసి అతిథి గృహాన్ని పరిశీలించారు. చీరాల మహిళ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల పిఓలు, ఏపీఓల శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగడానికి పిఓలు, ఏపీవోలు బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఎన్నికల విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్ఓ జి.సూర్యనారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నగదు, మద్యం అక్రమ రవాణా అరికట్టాలి

- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీ జిల్లాలోని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్వయంగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించి, పోలీసు అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టి, ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేలు కంటే ఎక్కువ నగదు ఎవరైనా తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. నగదు,అక్రమ మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేసేటప్పుడు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. చెక్ పోస్టలలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.

సంకీర్ణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : సంకీర్ణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నందిరాజుతోట, కొండు బొట్లవారి పాలెం, పిస్సుబోయినవారి పాలెం, తోటవారిపాలెం, వల్లూరివారిపాలెంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ ప్రచారానికి ప్రజలు,అభిమానులు, టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీ అభిమానుల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. నందిరాజు తోటలో ప్రచారంలో భాగంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ గౌతు లచ్చన్న పేరిట కళ్యాణ మండపం కట్టిస్తానని హామీ ఇచ్చారు. సంకీర్ణ ప్రభుత్వంతోనే చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నూటికి నూరు శాతం కృషి చేస్తానన్నారు.ప్రజల మద్దతుతో వచ్చేది ప్రజా ప్రభుత్వ మేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలతో పాటు ప్రజలు మూడు పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించి 22 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు మండల వైద్య అధికారి డాక్టర్ రమీజు అహ్మద్ తెలిపారు. శనివారం వీధుల్లో ఐస్ బండిపై శీతలపానీయాలు అమ్మే వ్యక్తి వద్ద నుండి రస్నా అనే పానీయం తాగి పలువురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి చిన్నారులను గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారన్న సమాచారంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ రమీజు అహ్మద్ తెలిపారు. మరో నాలుగు రోజులు పాటు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చిన్నారులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య శిబిరం వద్దకు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలను శీతల పానీయాలకు దూరంగా ఉంచాలన్నారు.ఎండలో అధికంగా కాస్తున్నందు వల్ల పిల్లలకు కేవలం మజ్జిగ,కొబ్బరి బోండా,ఓఆర్ఎస్ గ్లూకోజ్ లాంటివి మాత్రమే తాగించాలన్నారు.పిల్లలను ఎండలో తిరగకుండా ప్రతి తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శీతల పానీయం విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన చిన్నారులు గాలి నిత్య, మేడ వెంకట సాయి, జంగ్రజుపల్లి గ్లోరీ, గాలి దీక్షిత్ బాబు శనివారం శీతల పానీయాలు తాగి అస్వస్థతకు గురయ్యారు. వీరిని వారి తల్లిదండ్రులు చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని శ్రీ రామచంద్ర చిన్నపిల్లల హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. హాస్పిటల్ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు శీతల పానీయాలు అమ్మిన అదే గ్రామానికి చెందిన జంగ్రజుపల్లి రాజశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

బాపట్ల జిల్లా అభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యం

కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే బాపట్ల జిల్లా అభివృద్ధి సాధ్యపడుతుందని కేంద్రమాజీ మంత్రి జేడీ శీలం తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప టీడీపీ వైసీపీలు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. వైసీపీ ఎంపీ నందిగం సురేష్ ఉత్సవ విగ్రహంలా ఉన్నారు. కేంద్రమంత్రిగా పనిచేసిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ వాటర్ ప్లాంట్ లు కళ్యాణ మండపాలు పరివర్తన భవనాలు వందల సంఖ్యలో ఎంపీ నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను విభజించిందని నెపం వేసే ముందు వైసిపి, టిడిపిలు గత 15 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఎంత మేర అభివృద్ధి చేశాయో ప్రశ్నించుకోవాలన్నారు. బిజెపి లాంటి మతతత్వ పార్టీలు దేశానికి చాలా హానికరం అన్నారు. మణిపూర్లో జరిగినటువంటి సంఘటనలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతిపక్ష ఎంపీలు నోరెత్తి మెదపకపోవడం విచారకరమైన సంఘటన అన్నారు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పంజాబు ఢిల్లీ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీ జాతీయ కన్వీనర్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి, ఆ పార్టీ ఎన్నికలకు సరిగ్గా సమాయత్వం అవలేని పరిస్థితిని కల్పించుట దుర్మార్గం అని తీవ్రంగా ఖండించారు. సిపిఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచంలో నేడు కొన్ని దేశాలలో భారతదేశంలో జరుగుతున్న ప్రజాస్వామ్యం అపహాస్యము గురించి చర్చ జరుగుట చాలా శోచనీయం అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని వారి గెలుపుకు ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సమాజ్వాది, ఆప్, విసికె తదితర పార్టీల ప్రతినిధులు ప్రతి ఒక్కరూ అభ్యర్థులు సహకరించి గెలిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దోనేపూడి దేవరాజు, చింత బాబూరావు, ఎస్వీఆర్ కుమార్, శీలం సాగర్, పల్లపట్ల శంకర్ రెడ్డి, బక్క రోశయ్య దండు రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోన రఘుపతి దళితులకు క్షమాపణ చెప్పాలి

డాక్టర్ జి.చార్వాక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంబేద్కర్ జయంతి వేడుకలను అపహాస్యం చేసిన బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చార్వాక మాట్లాడుతూ జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు వేగేశన నరేంద్ర వర్మ తన్నేటి కృష్ణ ప్రసాద్ విగ్రహ వద్దకు వచ్చారన్నారు. టీడీపీ నేతలు అక్కడ ఉండగానే కోన రఘుపతి బైక్ ర్యాలీతో డీజే పెట్టుకొని అట్టహాసంగా అక్కడ రావడం జరిగిందన్నారు. అంబేద్కర్ అభిమానులను కోన రఘుపతి పార్టీకి చెందినటువంటి వాళ్ళు జై కోన జై కోనా రఘుపతి నినాదాలు చేస్తూ జనాన్ని తోసివేశారని కోన రఘుపతిని జనం భుజాల మీద ఊరేగుతూ అంబేద్కర్ బొమ్మ దగ్గరకు వచ్చి పవిత్రమైన ప్రదేశాన్ని అపవిత్రం చేశారన్నారు.నినాదాలు చేయటమే కాక టీడీపీ క్యాడర్‌ను తోసివేశారన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి జై భీమ్ అనే నినాదానికి బదులుగా అతని మనువాద భావజాలంతో దళిత బహుజన యువకులను రెచ్చగొట్టి వారి చేత జై కోన జగన్ అనే నినాదాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. మా ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆయన వారసుల సమక్షంలో వైసీపీ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహ రైలింగ్ లోపలికి వచ్చి జై కోన జై రఘుపతి అంటూ నినాదాలు చేస్తూ గందరగోళాన్ని సృష్టించారన్నారు. గతంలో కూడా బాపట్ల పార్లమెంటు ఎస్సీలకు ఇవ్వటం దురదృష్టకరమని మాట్లాడిన రఘుపతి కుల దురహంకారంతో అంబేద్కర్ జయంతి వేడుకలను అపహాస్యం చేశారన్నారు. దీన్ని నిరసిస్తూ ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో నియోజకవర్గంలో దళితులకు దగ్గరికి ఈ సంఘటన తీసుకెళ్తామని క్షమాపణ చెబితే ఎమ్మెల్యేను వదిలేస్తామని దళిత సంఘాలు డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని అవమానపరిచిన ఎమ్మెల్యే కోన రఘుపతి తక్షణమే నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని గ్రామాల్లో ఉన్న మా దళిత బిడ్డలను డబ్బులు ఇచ్చి ముందు పోయించి ఊరేగింపుగా వచ్చి అంబేద్కర్ బొమ్మని అంబేద్కర్ బొమ్మ ఉన్న ప్రదేశాన్ని అపహాస్యం చేశాడన్నారు. అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్,మాల మహానాడు ఉదయ్ కిరణ్,ఏఎస్ఐఎస్ జిల్లా అధ్యక్షులు గొర్రె ముచ్చు వందనం,ఉన్నం విజయ్ కుమార్,దళిత మహిళ నాయకులు దాసరి లక్ష్మి, కుమ్మరి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన జగన్

- **బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ఏలూరి**
- **5 వేల మంది యువతకు ఉద్యోగ కల్పనకు చర్యలు**

విశాలాంధ్ర - పర్చూరు : బీసీలను సీఎం జగన్ మోహన్ రెడ్డి దారుణంగా మోసం చేశాడని, బీసీలంతా ఐక్యమై సమన్వయంతో జగన్‌కి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం చిన్నగంజాం మండలం పెద్దగంజాం పరిధిలోని కొత్తపాలెంలో జయహో బీసీ సదస్సు బీసీ సెల్ మండల అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం అనేది పది మందికి ఉపయోగపడాలని మనల్ని అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదించేందుకు కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలతో వ్యాపారం చేసే ప్రభుత్వ నడుస్తుందని దానిని సాగనంపాలన్నారు. యాదవులను అణగదొక్కిన చరిత్రహీనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఇతర పరికరాలను 90 శాతం వరకు సబ్సిడీతో అందించామన్నారు. చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలి వాటి వేట హక్కులు మత్స్యకార సహకార సంఘాలకు అప్పగించామన్నారు. బీసీ సబ్ ప్లాన్ ప్రత్యేక ఉపప్రణాళిక ద్వారా రూ. 75,000 కోట్లు కేటాయిస్తానని చెప్పి ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోకుండా దారి మళ్ళించారని మండిపడ్డారు. బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పేరుకే కానీ అమలులో శూన్యమన్నారు. టీటీడీ చైర్మన్ లాంటి గౌరవప్రదమైన పదవులతో పాటు, 212 కీలకమైన నామినేటెడ్ పదవులు రెడ్లకే కేటాయించారన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవులు ముఖ్యమంత్రి సొంత సామాజిక వర్గం వారికే కేటాయించి అన్ని వర్గాలను అవమానించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 ఏళ్లుగా 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతంకు తగ్గించి నా బీసీలంటూ మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. సబ్ ప్లాన్ నిధులను బీసీ సోదరులకు అందకుండా చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.బీసీ విద్యార్థులకు సరైన విద్యా ప్రోత్సాహకాలు కూడా అందకుండా చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

- అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...

చిన్నగంజాం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పెద్దగంజాం చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధిని నిర్మించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని మళ్లీ ఓటు అడిగానని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తానన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిషర్ మాన్ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన గ్రామ వలంటీర్లు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్థవీడు మండలం, నాగులవరం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ చల్లా శివ మరియు వల్లెపు ఆంజనేయులు, ఏశమాల రాజశేఖర్‌లు తెలుగుదేశం పార్టీలో చేరారు. అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తానని వాలంటీర్ తెలిపాడు.

వెంకట లక్ష్మమ్మకు నివాళులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎంపాడు గ్రామంలో గంటా సుబ్బారెడ్డి కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఎండీ మాతృమూర్తి కీర్తిశేషులు గంటా వెంకట లక్ష్మమ్మ దశదినకర్మలో కనిగిరి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వెంకట లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి,మురహరి నరసయ్య,కేటీఆర్,ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, మరియు తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

40 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎంపాడు మండల కేంద్రంలో సోమవారం 40 మంది వాలంటీర్లు రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ 40 మంది వాలంటీర్లందరూ కలిసి రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవోకు అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ తాము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామన్నారు. అలానే వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేసి మరలా జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని అన్నారు.

వీఆర్వో కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర – యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి గ్రామ వీఆర్వోగా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కాలేషా వలి కుటుంబానికి రూ. 2లక్షల చెక్కును జిల్లా ఆర్డీవో రవీంద్ర వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు.మృతి చెందిన రోజు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందజేశారు.ఆయనకు భార్య కుమారుడు,కుమార్తె ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సత్యనారాయణ, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

ప్రకాశం- నంద్యాల చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-గిద్దలూరు : వాహనాలు తనిఖీ తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, తనిఖీ చేయవలసిన విధివిధానాలపై సిబ్బందికి పలు సూచనలు జారీ చెక్ పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు చేపడుతూ అక్రమ మద్యం, నగదు మరియు ఇతర ప్రలోభ వస్తువులు రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ సూచించారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి నగదు, మద్యం, ప్రలోభపరిచే ఉచిత వస్తువులు మొదలగు వాటి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ గిద్దలూరు పీఎస్ పరిధిలో దిగువమెట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రకాశం-నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తనిఖీలు చేసిన వాహనాల రిజిస్టర్ ను చెక్ చేసి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తనిఖీ చేయవలసిన విధివిధానాలపై పలు సూచనలు జారీ చేసారు.చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాలు,బహుమతులు మొదలగునవి రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని వదలకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీల్లో పట్టుబడిన నగదు, నగలు,మద్యం మొదలగునవి గురించి అధికారులకు తెలియపరిచి తదుపరి చర్యలు తీసుకోవాలని,నిర్లక్ష్యం వహించ కుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-టంగుటూరు : అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక టంగుటూరు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ కూడలి వద్ద స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ రమణారెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టంగుటూరు అగ్నిమాపక కేంద్రం నుండి ర్యాలీ ప్రదర్శిస్తూ, ప్రజలకు కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కోడలు వద్ద ఫైర్ మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు పారవేసేముందు ఆర్పి వేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే ఆర్పడానికి ఎల్లవేళలా నీటిని అందుబాటులో ఉండేటట్లు నిలువ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంట ఇంటిలో చెడిపోయిన గ్యాస్ ట్యూబును ఐఎస్ఐ మార్కు గల కొత్త ట్యూబ్‌తో వెంటనే మార్చుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గడ్డివాములను నివాస గృహములకు 60 అడుగుల దూరంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101, 100 మరియు 108 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డ్రైవర్ ఆపరేటర్ సిహెచ్. బంగారు బాబు, లీడింగ్ ఫైర్ మాన్ టీ.బాలకృష్ణ, డ్రైవర్ ఆపరేటర్ బి.సుబ్రహ్మణ్యం, ఎ. కిషోర్, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో నీటి సమస్య వద్దు

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రామాలలో నీటి సమస్యను రానివద్దని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎండలు మండుతున్న వేల గ్రామాలలో భూగర్భ జలాలు అడుగండుతున్నాయని ఈ క్రమంలో నీటిని జాగ్రత్తగా వాడుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కా తదితర సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి : చింతలచెరువు

విశాలాంధ్ర-పామూరు : పార్టీలకు, కులాలకు, కులాలకు మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని చింతలపాలెం, నుచ్చుపొద, తిరగలదిన్నె, తదితర గ్రామాలలో నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు పిన్నక రత్తయ్య, యాట రాఘవేంద్ర పాల్గొన్నారు.

నాగర్పమ్మ కొలుపుల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో మానం రవికుమార్ కుటుంబ సభ్యులు సోమవారం నాగర్పమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మానం నరసింహారావు, మానం మాల్యాద్రి, మానం మాధవ, చెనికల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, మాజీ ఉప సర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, మల్లికార్జున, కోటయ్య, కొండయ్య, మానం మల్లికార్జునరావు, చెనికల పుల్లయ్య, చెనికల మాల కొండయ్య (వెంగమాంబ ఆటో ఫైనాన్స్ ఒంగోలు) మిరియం గురవయ్య, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, నాగర్పమ్మ భక్తులు భారీ సంఖ్యలో కొలుపుల్లో పాల్గొన్నారు.

అశోక్ రెడ్డి పర్యటనతో.. ఫుల్ జోష్‌లో ఎన్డీఏ కూటమి శ్రేణులు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి రెండు రోజులుగా కొమరోలు మండలంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి ఫుల్ జోష్‌లో ఉంది. ప్రతి గ్రామానికి ముత్తుముల అశోక్‌రెడ్డి వెళ్లి సమావేశాలను ఏర్పాటు చేస్తూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే చేయబోయే పనులు, సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ వైసిపి ప్రభుత్వం చేయని అభివృద్ధిపై ప్రజలకు విశ్లేషిస్తూ దూసుకు వెళ్తున్నారు. తాను స్థానికుడిని అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ.. తాను మీ మనిషిని ఇక్కడే పుట్టాను.. ఇక్కడే పెరిగాను. ఇక్కడి సమస్యలు నాకు మాత్రమే తెలుసు.. నేను మాత్రమే పరిష్కరించగలను.. అనే మాటలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ.. సైకిల్ గుర్తుకు ఓటు వేయండి.. తనను ఎమ్మెల్యేగా గెలిపించండి.. మరోసారి గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఓటర్లను తనదైన శైలిలో అశోక్ రెడ్డి ఆకర్షిస్తున్నారు. కొమరోలు మండలంలో అధిక సంఖ్యలో బంధువర్గం, శ్రేయోభిలాషులు అశోక్ రెడ్డికి ఉండటంతో ఎన్డీఏ కూటమి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లుగా తెలుస్తుంది.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, శంఖారావం - సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దాసల్లపల్లి గ్రామంలో క్యాలెండర్లు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి,గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,సుమిత్ర తిరుపతిరెడ్డి,కూరాకు బాల నారాయణ,గట్లా కృష్ణారెడ్డి, కుందూరు శ్రీరామ్ రెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, గట్ల వెంకటేశ్వరెడ్డి,పగ్గాల మల్లికార్జున,షేక్ నాగూర్ మీరావాలి,దాసల్లపల్లి మాజీ సర్పంచ్ గూడూరి రాజారావు, వైసీపీ పార్టీని వీడి,డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చేపలవేట నిషేధం అమలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సముద్రంలో ఏప్రిల్ నెల 15 నుండి జూన్ నెల 14 తేదీ వరకు 61 రోజుల పాటు చేపలవేట నిషేధం అమలులోకి వచ్చినట్లు చీరాల మత్స్య శాఖ సహాయ సంచాలకులు బి.కృష్ణకిషోర్ తెలిపారు. యాంత్రిక పడవలు, మేకనైజ్డ్, మోటారు పడవల ద్వారా జరిగే అన్ని రకాల చేపల వేటను నిషేధించారన్నారు. ఈ సమయంలో సముద్రంలో సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించడం, వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం ద్వారా మత్స్య సంపదను పెంపొందించేందుకు ఈ నిషేధం విధించారని తెలిపారు. మత్స్యకారులు సహకరించాలని కోరారు.నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన బోట్ల యజమానులకు ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టాన్ని అనుసరించి శిక్ష విధించనున్నట్లు తెలిపారు. బోట్లు, మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని జరిమానా విధిస్తామన్నారు. చేపలవేట నిషేధం సక్రమంగా అమలయ్యేందుకు మత్స్య శాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. సముద్రంలోకి చేపల వేటకు వెళ్ల రాదన్నారు. మత్స్యకారులు చేపల వేట నిషేధ సమయంలో తమ వలలకు, పడవలకు మరమ్మత్తులు చేసుకుంటారు. ఈ సమయంలో ప్రభుత్వం వారి జీవనోపాధికి ఆర్థిక సాయం అందిస్తుంది.పనులకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలు చేసినట్లయితే తమకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలు లభ్యమవుతాయన్న ఆశాభావాన్ని పలువురు మత్స్యకారులు వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - వేమూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు తెలియజేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీని ఓడించండి : నీలం

విశాలాంధ్ర- చీరాల : ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ పిలుపునిచ్చారు. సోమవారం చీరాలలోని కొత్తపేట ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో దళిత మహాసభ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీని ఓడించాలని మోడీ ప్రధానిగా వచ్చాక, దేశంలో నియంతృత్వం పెరిగిందన్నారు. అంబేద్కర్ తగలబెట్టిన మనుస్మృతిని మళ్ళీ తీసుకు రావాలనేది ఆర్ఎస్ఎస్ అజెండా అని ఆర్ఎస్ఎస్ అజెండా కోసం, మోడీ ఆధునిక అశ్వమేధ యాగాన్ని చేస్తున్నడన్నారు. కులాన్ని బట్టి శిక్షలు వేశారని,అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చాక నేరాన్ని బట్టి శిక్షలు వేశారని చెప్పారు. మొన్న చంద్రబాబును,హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేసినా, నిన్న కేజ్రీవాల్‌ను, కల్వకుంట్ల కవితను అరెస్టు చేసినా మోడీ ఆధునిక అశ్వమేధ యాగం (బెదిరించి, వేధించి లొంగతీసుకోవడం)లో భాగమే అన్నారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ మాట్లాడుతూ రాజ్యాంగానికి సవరణ చేయాలంటే సభలో మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు ఉంటే చాలన్నారు. ఏకంగా రాజ్యాంగాన్నే మార్చాలంటే 543 ఎంపీలకుగాను కనీసం 400 మంది ఎంపీల మద్దతు ఉండాలన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలనుకుంది కాబట్టే, బీజేపీ 400 మంది ఎంపీ సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు గొర్రెముచ్చు రాంబాబు, దిలీప్ కుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని, యద్దనపూడి, అనంతవరం, పూనూరు గ్రామాలలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, టి.కృష్ణ ప్రసాద్‌లను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ వృద్ధులకు రూ.4000పెన్షన్, ప్రతి మహిళకు రూ.1500 వంటి పథకాలను చెబుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ, సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ, కొండల రాయుడు, సూరిశెట్టి సతీష్ ,తదితర నాయకులు మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

గిద్దలూరును అభివృద్ధి చేయటమే అశోక్‌రెడ్డి లక్ష్యం

ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే అశోక్‌రెడ్డి లక్ష్యం అని వారి సతీమణి ముత్తుముల పుష్పలీల ప్రజలకు వివరించారు. సోమవారం ఉదయం పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వారు టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి కృషితో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గుండ్లమోటు నుండి పైపులైన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. గిద్దలూరు ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటారని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే వారి లక్ష్యం అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా తమకు మద్దతుగా నిలిచి మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి గారికి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

గులకరాయి డ్రామాలు జనం నమ్మరు

విశాలాంధ్ర - చీరాల రూరల్ :

ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతోనే గులకరాయి డ్రామాకు తెరలేపారని కానీ ఈ డ్రామాలు నమ్మే స్థితిలో జనం లేరని నియోజకవర్గ తెదేపా, భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం కానీ డ్రామాలను మేం ఖండించలేమన్నారు. మంత్రులు, వైసీపీ నేతలు ఇది చంద్రబాబు నాయుడు కుట్ర, ప్రతిపక్షాల కుట్ర అనడం విడ్డూరంగా ఉందన్నారు.చేతనైతే దాడి చేసిన వాడిని పట్టుకుని చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంపై దాడి జరుగుతుంటే డీజీపీ,ఇంటెలిజెన్స్ చీఫ్,ప్రధాన కార్యదర్శి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని కాపాడలేని అధికారులు రాష్ట్ర ప్రజలను ఏం కాపాడతారన్నారు. చంద్రబాబు నాయుడు కుట్ర అని హోంమంత్రి కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

విశాఖలో కోడి కత్తి సంఘటనలో అయిన చిన్న గాయానికి ఏపీలో ట్రీట్మెంట్ చేసే వైద్యులు లేరని హైదరాబాద్ వెళ్లారని,ఏపీ పోలీసులను చేతకానివాళ్లుగా చూపి,ఎన్ఐఏ దర్యాప్తు కోరారని గుర్తు చేశారు. విచారణ జరిపిన ఎన్ఐఏ కుట్రలు లేవు,కుతంత్రాలు లేవని తేల్చిపడేసింది,కానీ నిందితుడు శ్రీనును ఐదేళ్లు జైల్లో అన్యాయంగా ఉంచారన్నారు.2019 ఎన్నికల్లో కోడికత్తి డ్రామా, మా చిన్నాన్నని చంపేశారు. ఒక్క ఛాన్స్ అంటూ డ్రామాలేశారని ఇప్పుడు మళ్లీ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టిస్తోందని తెలుసుకుని గులకరాయి డ్రామాకు తెరలేపారన్నారు. ఇలాంటి డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుంచుకోవాలన్నారు. నీ దోపిడీ, బెదిరింపులు,దుర్మార్గపు పాలన వద్దని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. నెల తర్వాత తట్టా బుట్టా సర్దుకుని తాడేపల్లి ప్యాలెస్ నుంచి జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండు జగన్ అని హెచ్చరించారు. తెదేపా పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, యువనాయకులు ఎం గౌరీ అమర్ నాథ్, స్థానిక తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

-ఎంపీ మాగుంట, ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : ఆర్య వైశ్యులకు అండగా ఉంటామని మాగుంట శ్రీనివాస్ రెడ్డి, కూటమి కనిగిరి నియోజకవర్గం అభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక పవిత్ర ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలన లో రాష్ట్రంలో ఆర్యవైశ్యులు వ్యాపార పరంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. దాడులకు సైతం తెగపడ్డారని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించడంతోపాటు వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో నడికుడి రైల్వే మార్గం కోసం తన కృషి చేసి నట్టు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే దర్శి ప్రాంతం వరకు రైల్వే మార్గం పూర్తిగా వచ్చిందన్నారు .మూడు మాసాల్లో కనిగిరి కి రైలు రాబోతుందన్నారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఆర్యవైశ్యులు తనకు ఆదరించి మద్దతుగా నిలబడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షు డు డూండి రాకేష్, వివి మనోహ ర్రావు, నీలిశెట్టి సుబ్బారావు, ఐవీ నారాయణ ,బొగ్గరపు సద్గురు, మారుతి, వి చంద్రశేఖర్, ఏ రంగా రమేష్, జి పవన్ కుమార్ డి సుబ్రహ్మణ్యం యువ రాజ్ కోట సురేష్ ,సుందర రాజా ,టి మహేష్, కె. సత్యనారాయణ, ఎంవీ సోమ శేఖర్, ఓ కృష్ణ , జయసింహారెడ్డి, కోట సత్య నారా యణ, కె వెంకట సత్యం, పి. కొండలరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

20 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని గ్రామ వలంటీర్లు 20 మంది రాజీనామా చేసారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను స్థానిక ఎంపీడీఓకు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తుంటే ప్రతి పక్షాలు తమపై లేని పోని నిందలు వేస్తున్నారన్నారు. అందుకే రాజీనామా చేసి, వైసీపీ గెలుపు కోసం కనిగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ని మరియు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. రాజీనామా చేసిన వారిలో అరివేముల, అయ్యాలూరివారిపల్లి, అంబవరం కొత్తపల్లి, డీజీపేట, ఉప్పలపాడు, రాజుపాలెం, చింతపుడు సచివాలయం పరిధిలలో ని ఖాజా షరీఫ్, రవి, శేఖర్, శివ, అనిల్, ప్రసాద్, ప్రేమ్ కుమార్, మహేంద్రరెడ్డి, రవి, చార్లెస్, నరేష్, బాషా, నాగేంద్ర, ప్రసాద్ తిరుపాలు, రవి, మనోజ్, అల్లూరి బాబు, భాగ్యరాజు, సోను ప్రియ, శ్యామల తదిదరులు పాల్గొన్నారు.

19న ఎరిక్షన్ బాబు నామినేషన్ దాఖలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 19న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యర్రగొండ పాలెం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వేగినాటి శ్రీనివాస్, రెంటపల్లే సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ బజార్, వెంకట సుబ్బయ్య నగర్ -1, 2, ఇందిరానగర్ నందు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమారుడు గూడూరి అజిత్ కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా పాల్గొని సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎంపీగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. బాబు సూపర్ - 6 పథకాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలను టీడీపీ అందిస్తుందని, యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్దే టీడీపీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి, షేక్ మాబు, మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, రావి క్రింది సుబ్బారత్నం, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, నాగేళ్ల సత్యనారాయణ, జనసేన అధ్యక్షుడు కే మురళి, వల్లపు నేని కాశయ్య, శ్రీను, షేక్ రఫీ.షేక్. మంజూరు బాషా,చెన్నారెడ్డి, షేక్ మంజూరు భాష,టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అధికారులకు అవగాహన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈవియం యంత్రాలపై పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం సోమవారం తాహసీల్దార్, ఏఆర్ఓ రామ కృష్ణ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలింగ్ అధికారికి, సహాయక పోలింగ్ అధికారికి, ఓపిఓలకు ఈవీఎం పనివిధానం, తీసుకోవలసిన జాగ్రతలు, పాటించవలసిన నియమాలను అధికారులు వివరించారు. ఎన్నికల అధికారులు తమ విధులు నిర్వహించే సమయంలో తప్పక ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు. యం ఈ ఓ రాజశేఖర్ రెడ్డి,అర్ ఐ ముకుంద హరి,ఓ అర్ ఓ లు,ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ 2కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి ర్యాంకులను సాధించిన విద్యార్థులను సోమవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఇరగని చలపతి రావు, సర్పంచ్ షేక్ బుజ్జి అభినందించారు. ఎంపీసీలో తాలుక ఫస్ట్, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 447 మార్కులు 95.1శాతం మార్కులు సాధించిన గోగు మహాలక్ష్మి ప్రథమ స్థానం సాధించగా బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 403 మార్కులు91. 6శాతం మార్కులు సాధించిన కానగారి రేవతి ప్రథమ స్థానం, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 802 మార్కులు సాధించిన జి. గురు వెంకట్, లను అభినందించారు. సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి ,ఉప సర్పంచ్ బాబురావు,మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, జక్కం వెంకటాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కట్టా'కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు ఇందిరా కాలనీకి చెందిన కట్టా పోతురాజు అంగవైకల్యంతో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న స్థానిక వైసీపీ నాయకులు, పూర్వ రోటరీ అధ్యక్షులు, సామాజిక కార్య కర్త కోట శ్రీనివాసరావు మంగళవారం పోతురాజు ఇంటికి వెళ్ళి రూ.5 వేలు ఆర్థిక సహకారం అందించారు. పోతురాజు కుటుంబ సభ్యులు కోటకు ధన్యవాదాలు తెలిపారు. పేదల విద్యాభివృద్ధికి సహకారం అంది స్తున్న కోట శ్రీనివాసరావును కాలనీ వాసులు అభినందించారు. వీరివెంట దేవరకొండ వెంకన్న, దేవరకొండ రాము, ఏడుకొండలు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

గుంటూరుకు ఈవీఎంలు తరలింపు

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక బీఏఆర్ అండ్ టీఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జడ్పీటీసీ ఎన్నికల కోసం నిల్వ చేసిన వంద ఈవీఎంలను మంగళవారం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ గోడౌన్‌కు పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్ తరలించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తరలిస్తున్నామని ఆర్ఓ తెలిపారు. వారితో పాటు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఉన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జనార్ధన్‌రావుకు సన్మానం

విశాలాంధ్ర-పామూరు : మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్‌రావు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భం గా సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయ రామిరెడ్డిలు దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా చీఫ్ సొసైటీ డైరెక్టర్ మోరుబోయిన గంగరాజు యాదవ్, డాక్టర్ నాయబ్ రసూల్, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు, పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, వార్డు మెంబర్ పిడుగు శీను, కాపు నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు పోకా నాయుడు బాబు, వాయినేని రాఘవ, కారం శెట్టి వెంకటేశ్వర్లు, యర్రసింగు మాల కొండ రాయుడు,రాహుల్ యాదవ్, కోటపాటికు అభినందనలు తెలిపారు.

ఎరువులు లారీ స్వాధీనం

విశాలాంధ్ర-కొమరోలు : సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఎన్నికల తనిఖీల్లో భాగంగా కొమరోలు మండలం అల్లినగరం చెక్‌పోస్ట్ వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ సభ్యులు డి బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు వారు తనిఖీలు నిర్వహిస్తుండగా, పిడుగురాళ్ల నుండి కర్ణాటక వెళ్తున్న ఎటువంటి కొనుగోలు రసీదులు లేనటువంటి 29.7 టన్నుల క్రిబ్కో కంపెనీకి చెందిన యూరియా లోడును స్వాధీన పరుచుకుని దగ్గరలో ఉన్న అల్లినగరం రైతు భరోసా కేంద్రం గోడౌను నందు భద్రపరిచారు. తర్వాత స్థానిక మండల వ్యవసాయ అధికారి, కొమరోలు వారికి సమాచారం అందించి 6ఎ కేసు బుక్ చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకి ఫైల్ సమర్పించాలని సూచించారు.

టీడీపీలో వలసల జోరు



విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలో టీడీపీలో వరుస చేరికలు జోరుగా ఉంది.కొరిశపాడు మండలం పి,గుడిపాడు గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరి రావూరి సుందరబాబు ఆధ్వర్యంలో వైకాపాకు చెందిన 25 కుటుంబాలు సోమవారం వైకాపాను వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెదేపాలో చేరారు.అదే విధంగా అనమనమూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. తెదేపాలో చేరిన వీరందరికి ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువాలు కప్పి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-కొమరోలు : సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. గిద్దలూరు నియోజక వర్గ పరిధిలోని కొమరోలు మండలం, తాటిచెర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహన సదస్సులో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు అసౌకర్యం కలుగకుండా అవసరమైన అన్నీ ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కుపై అవగాహన పొందాలన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కునువినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజు ఓటు వేయాలన్నారు. ఓటర్లు ధైర్యంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు ఎస్ పి తెలిపారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి శ్రీమతి నాగజ్యోతి మాట్లాడుతూ, ఓటరు ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలచే కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్, గిద్దలూరు రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి, ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. తొలుత పోలీసు అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల తహసీల్దార్ మల్లికార్జునరావు, పోలీసు అధికారులు, తాటిచెర్ల ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ పథకాలే సంక్షేమానికి బాటలు

- బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు,రజ్జబ్ బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతోనే సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి రజ్జబ్ బాషా అన్నారు. సోమవారం మండలంలోని కోవిలంపాడు పంచాయితీలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించుకుంటేనే పిల్లలకు మన భవిష్యత్తు అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అయితేనే మన రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. చదువుకునే పిల్లలకు ప్రతి విద్యార్థికి తల్లి వందనం క్రింద రూ. 15వేలు, సంవత్సరానికి మూడు సిలిండర్లు, రైతులకు ఆర్థిక సహాయం సంవత్సరానికి రూ.20 వేలు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, ఉచిత బస్సు, యువతకు నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ. 3వేలు తదితర సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక సర్పంచి లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు ఎస్సి మాలకొండయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, అంకబాబు, వెంకటాద్రి, పద్మావతి, కనిగిరి టీడీపీ మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, నాయబ్‌రసూల్, గురు ప్రసాద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కోటపాటికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పామూరు : విద్యాదాత, నిగర్వి, నిస్వార్థ సేవకుడు, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు వద్ద మంచి గుర్తింపు కోటపాటి జనార్ధన్ రావుకు ఉండటంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో మండల టిడిపి అధ్యక్షులు వారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడిన కోటపాటి జనార్ధన్ రావుకు ఘన సన్మానం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ జనార్దన్ రావు కందుకూరు ఎమ్మెల్యే టికెట్ ఆశించడం జరిగిందన్నారు. కొన్ని సమీకరణల వలన జనార్దన్ రావుకు టికెట్ ఇవ్వలేక పోయారు. సన్మాన గ్రహీత కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ నాకు పదవుల మీద ఆశ లేదని తన సహకారం అడిగిన వారందరికీ నాకు తోచిన విధంగా అందిస్తూ ఉంటాన్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లో పనిచేసి కనిగిరి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ముందుగా కోటపాటి జనార్దన్ రావును ఘనంగా సత్కరించారు.

ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపం

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి: ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపమైందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాష్ట్రంలో వైకాపా ప్రజావ్యతిరేక పాలనపై తీవ్రంగా విరుచుకు పడ్డారు.సోమవారం ఆయన పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,సక్రమంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం లేదని ,నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ద ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తానని,అంతేకాక టిడ్కో ఇళ్ళను పేదలకు అందిస్తానని,తాగునీటి సమస్య పరిష్కారానికి గతంలోనే 82 కోట్లు నిధులు మంజూరు చేయించానని నేటికి ఆపథకం పూర్తిస్థాయిలో వాడుకలోకి రాలేదని వైసీపీ ప్రభుత్వం బాధ్యతగా పనిచేసి ఉంటే పట్టణ ప్రజలకు నీటి కష్టాలు ఉండేవి కాదని అన్నారు.జగన్‌రెడ్డి ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాగేసుకుంటున్నాడని అన్నారు.పెరిగిన నిత్యావసర ధరలు,ఓటిఎస్,చెత్త మీద పన్ను,ల్యాండ్ శ్యాండ్,వైన్,మైన్ మాఫియాకు అడ్డేలేకుండా పోయిందని ఇందుకు ఉదాహరణ ప్రక్కనే ఉన్న గుండ్లకమ్మ ,శింగరకొండ దుస్థితి అని పట్టణంలోని ప్రతి పౌరుడు తెదేపా వైసీపీ పాలన గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల ఎంపిగా టీ.కృష్ణప్రసాద్‌కు, ఎమ్మెల్యేగా తనకు ఓటువేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లను ఎమ్మెల్యే రవికుమార్ అభ్యర్ధించారు.కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వరిగడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ఎస్వీబీఎస్ కాలేజ్ సమీపంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో వరిగడ్డి వాము అగ్నికి ఆహుతైంది. కాలిపోయిన గడ్డివాము విలువ రూ.25 వేల వరకు ఉంటుందని యజమాని వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. గడ్డివాముకు నిప్పంటుకున్న క్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వరిగడ్డి వాముకు అంటుకున్న మంటలను ఆర్పి వేశారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో వరిగడ్డి వాము కాలిపోయినట్లుగా యజమాని వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

కొమరోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణ సమీపంలోని అమరా వతి కడప రాష్ట్ర రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళుతున్న బొలెరో వాహనం నుంచి వాహన టైరు అకస్మాత్తుగా ఊడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కడప నుంచి చిలకలూరిపేటకు టమాట లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం కొమరోలు వద్దకు రాగానే ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ప్రమాదవశాత్తూ రైలు పట్టాబడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని మర్లపాలెం గ్రామం వద్ద గల రైల్వే ట్రాక్‌పై పాత రైలు పట్టాలను లారీలో లోడు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లారీ నుండి రైలు పట్ట జారీ వేగంగా వచ్చి డ్రైవర్ ఎండి అనీష్‌ను తగలడంతో మిషన్‌కు పట్టాకి మధ్యన నలిగినటువంటి డ్రైవరు తీవ్ర అస్వస్థకు గురికాగా అక్కడే పని చేస్తున్న తోటి కార్మికులు 108కు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుని దరిశి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు క్షతగాత్రులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని ఆధార్ కార్డు ప్రకారం మృతి చెందిన డ్రైవర్ ది బీహార్ రాష్ట్రం అఖింపురుగా గుర్తించారు.

సుంకేసులలో నలుగురు వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామం సచివాలయంలోని ఎస్సీ పాలెంకు చెందిన వలంటీర్లు గుడ్డేపోగు సామేలు, గుడ్డేపోగు అశోక్, దర్శనం అవినాష్, భూతపాటి ప్రమోద్ స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఎంపీడీవో రాజ్కుమార్ నాయక్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ గెలుపు కోసం కృషి చేస్తామని మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడమే మా లక్ష్యం అని తెలియజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమయింది. మట్టిగుంట గ్రామానికి చెందిన జెట్టి రాజేష్ కు చెందిన ఇంట్లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో 20వేల నగదు, బంగారం ,బట్టలు ,నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎన్నికల విధులను అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు సూచించారు. ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఓటర్లకు అవగాహన కల్పిస్తూ స్వీప్ యాక్టివేషన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈఓ లు ఐవి రమణయ్య ,తిరుమల శెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అంబడిపూడి,సూరేపల్లి గ్రామాల నుంచి పలువురు వైకాపాను వీడి సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి గొట్టిపాటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

రాష్ట్రంలో యువకులకు ఉద్యోగులు రావాలన్న,రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.తెలుగుదేశం పార్టీ పాలనలో పేద బడుగు బలహీన వర్గాలకు నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు అన్నారు. పార్టీలోకి చేరిన వారిలో అంబడపూడి గ్రామ సర్పంచ్ కుసుమ కుమారి, మద్దుమాల రాజమోహన్,మద్దుమల కోటేశ్వరరావు, వాసుబాబు,మక్కెన పుల్లారావు,బండారు వెంకటేశ్వర్లు,కొరివి రాజీవ్ గాంధీ,నరేష్,గుదె వసంత రావు,కోపూరి కోటేశ్వరరావు, వీరబ్రహ్మం, నేలటూరి జయరావు,మద్దుమాల వేణు బాబు, ఎర్రిబోయిన ప్రసాదు,బొమ్మినేని శ్రీనివాసరావు సూరేపల్లి గ్రామానికి చెందిన గుర్రాల వసం,ఆంజనేయులు,గుర్రాల అనిల్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈవీఎంల పనితీరు, ఎన్నికల ప్రక్రియ పై సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికలకు సంబంధించి ఆధర్ పోలింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహించి, పిఒలకు, ఏపీవో లకు విధులు, బాధ్యతలను వివరించారు. ఎన్నికల ముందు రోజు ఏం చేయాలి, ఎన్నికల రోజు ఎలా చేయాలి అనే అంశంపై వివరించారు. పోలింగ్ నిర్వహణ ఎలా చేయాలి, బ్యాలెట్ పేపర్ ఏ విధంగా ఇవ్వాలి, ఈవీఎంల పనితీరు గురించి, ఓటింగ్ ప్రక్రియపై సెక్టోరల్ అధికారులు, బిఎల్‌వో లకు ముందుగా అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అయిపోయిన తర్వాత ఏం చేయాలి, ఓట్లు వేసిన అనంతరం సీలు ఎలా వేయాలి అనే దానిపై పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జే మధుబాబు, ఎంఈఓలు ఎం సుబ్బారావు, కే వెంకటేశ్వర్లు, ఏపిఎం ఎం హనుమంతరావు, డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను జిల్లా ఎన్నికల అధికారి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభించారు.ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంపై సిబ్బందిని అభినందించారు. తదుపరి కావూరు గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని రెండు పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఓటు హక్కుపై అవగాహన పొందాలన్నారు.ఆయన వెంట చెరుకుపల్లి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, డిఎల్‌పిఓ,ఈఓపిఆర్‌డి తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి 25 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం గాడిపత్రివారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయకుమార్ ఆశీర్వదించాలని కోరారు. గాడిపత్రివారి పాలెం గ్రామంలో 25 కుటుంబాలు వైసిపి నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎన్ విజయకుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సెక్రెటరీ అడకా స్వాములు, చీమకుర్తి మండల టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పుట్టా బ్రహ్మయ్య, మాజీ మండల తెలుగు యువత నాయకులు గమిని ప్రసాదు,పార్టీ అధ్యక్షులు జ్యోతి వేణు,సీనియర్ నాయకులు గమిని బాలకోటేశ్వరరావు మండల పెద్ద శేషయ్య, దేవినేని హనుమంతరావు, గమిని కృష్ణారావు, మండల సెక్రెటరీ వేల్పుల శ్రీనివాసరావు, గంగినేని సుధాకర్ రావు,మండల కోటేశ్వరరావు, పార్లమెంటు రైతు సెక్రెటరీ ఎనికపాటి నరసయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ అత్తాల ఏసుబాబు,పార్లమెంటే యసీసెల్ సెక్రెటరీ రమ్మతోటి అంకమ్మరావు,మండల రామాంజనేయులు, గట్టు హరీష్,రంపతోటి ఏడుకొండలు,జ్యోతి చిన్న అంజయ్య, పంబా రాజేష్ జ్యోతి, శివాంజనేయులు పైడిపాక మూసలయ్య, పైడిపాక నాగేశ్వరరావు, బోటిపాక సుబ్బారావు, గండిపీడు దావీదు, గండి సుబ్బారావు,షేక్ మస్తాన్,ఇమ్మడిశెట్టి శ్రీను,చుక్కా వెంకట శేషయ్య, కల్లేపల్లి చలపతి రోశయ్య, మరియు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల మనిషి 'ఏలూరి'

- ◈15 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవా కార్యక్రమాలు
- ◈ నియోజకవర్గంలో ఉచిత మెగా వైద్యశిబిరాలు
- ◈కష్టం అని తెలిస్తే స్పందించే ఆప్తుడిగా పేరు
- ◈టీడీపీలోకి క్యూకడుతున్న నియోజకవర్గ ప్రజలు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజల మనిషిగా ప్రజా సేవకుడిగా తన నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ భరోసా ఇచ్చి అండగా నిలిచే ఏలూరి సాంబశివరావు వెంటే నడిచేందుకు ప్రజలు రోజురోజుకు క్యూ కడుతున్నారు. గత కొన్ని రోజులగా పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు. టీడీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా పర్చూరు ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరి ప్రజల మనిషిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 15 సంవత్సరాల నుంచి నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ కర్షక, కార్మికులకు అండగా నిలుస్తూ కష్టమని తెలిసిన మరోక్షణమే స్పందించే నేతగా ప్రజల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రజలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో అనుభవజ్ఞులైన వైద్యులచే మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారు. కులం మతం ప్రాంతం భేదం లేకుండా పర్చూరులో చేస్తున్న సేవలకు ప్రజల ఆప్తుడిగా పేరు తెచ్చుకున్నారు.

– టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పార్టీ రథసారిథిగా ముందుకు నడుపుతున్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మారుస్తూ మూడోసారి గతంకంటే ఎక్కువ మెజార్టీతో గెలిచేలా నియోజకవర్గంలో పర్యటను చేస్తూ ప్రజల చెంతకు మరింతగా చేరుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా లేకున్నా తనన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న ప్రజలకు ప్రతి అవసరతలో తోడుగా ఉంటూ నేనున్నా అంటూ భరోసా ఇస్తున్నారు. నియోజకవర్గంలో రైతులు, ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ బాసటగా నిలుస్తున్నారు. రైతులకు సాగు నీటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ సమయానికి నీరు అందేవిధంగా తీసుకుంటున్న చర్యలపై కర్షకులు ఏలూరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది పంట పొలాలను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని స్వయంగా పరిశీలించే విధంగా చర్యలు చేపట్టి ఆర్థికంగా చేయూతనిచ్చారు.

– ఏలూరితో కలిసి నడిచేందుకు నియోజకవర్గంలో ప్రజలు టీడీపీలోకి ముమ్మరంగా చేరుతున్నారు. పర్చూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌పి నుంచి ప్రతినిత్యం వందల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. రాజకీయాలకతీతంగా వేలాదిమంది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంట కలిసి నడిచేందుకు ఆ పార్టీలోకి చేరుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వైసిపి ప్రధాన నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ టీడీపీలోకి రావాలని ఆహ్వానిస్తున్నారు. ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం వైసీపీని వీడాలని పిలుపునిచ్చారు.

– కొలలపూడి గ్రామం నుంచి

తాత అమరయ్య,గోరంట్ల వెంకటనారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, తాతా శివాజీ, తాతా వెంకటేశ్వరరావు, సూరగాని కొండయ్య, తాతా రాంబాబు,తాతా గంగయ్య, తాత శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, బుద్ధం శ్రీను, గుడిపల్లి శ్రీనివాసరావు, పరస పోతురాజు, గాలి ఏడుకొండలు, ఎడవల్లి సాంబశివరావు, తాతా వెంకటనారాయణ, తాతా కోటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఏమినేని తాతయ్య, గాలి సాంబయ్య చేరారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, కందిమళ్ళ కొండలరావు, తాటి నాగార్జున ఇతర నాయకులు ఉన్నారు.

పూసపాడు నుండి..

కంకట వెంకటరావు, కంకట వెంకట సుబ్బారావు, రాజుపాలెం నాగు, దేశ పోతురాజు, పోతినిశెట్టి శ్రీనివాసరావు, మంగిశెట్టి నాగ శీను (స్వాములు),వెంకట నాగేశ్వరరావు (దత్తు), కంకట కృష్ణారావు, కంచేటి రాఘవరావు, శివరాజు చెన్నయ్య, కంకట లక్ష్మీనారాయణ,కంకట మాధవరావు, నీలకంఠం నాగ శీను, కంకట నవీన్, దేశ రాములు, గుమ్మడి శ్రీను, దేసు శ్రీను, కంకట శ్రీనివాసరావు, వెంకట భాస్కరరావు, శివరాజు నాగ శీను, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొంతా వెంకట సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దుకూరి బ్రహ్మం,కంకట వెంకట రాంబాబు,గంటా బాబు, రమేష్ తదితరులు ఉన్నారు.

చినగంజాం అంబేద్కర్ నగర్, మసీదుపేట, సోపిరాల.

మార్పు సుకుమార్, గేరా ఆశా, సలగల గోపి, మేడికొండ వంశీ, దాసరి దీపక్, మేడికొండ గురవయ్య, షేక్ గౌస్ బాషా, షేక్ సుభాని, గంటా అనిల్ కుమార్, కోలా సురేష్ బాబు, షేక్ బషీర్, అచ్చుతుని పద్మప్రియ, నందం లీలావతి, అన్నం జయప్రద, షేక్ రబ్బాని, షేక్ మదర్సా, కాయల మురళి, షేక్ ఖలీల్, షేక్ సలీం, షేక్ కైఫ్ భాష, షేక్ మహబూబ్ సుభాని, షేక్ బాజీ, షేక్ కరిముల్లా భాషా, షేక్ షఫీ, పఠాన్ ఆయుబ్ ఖాన్, కృత్రి బాలాజీ సింగ్, షేక్ బాజీ, షేక్ రసూల్, షేక్ సైదా, షేక్ సత్తార్ వలి, షేక్ జాకీర్ హుస్సేన్, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ మౌలాలి, షేక్ ఇర్ఫాన్, షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ మౌలాలి ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా: చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న తనను, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని ఆదరించి గెలిపిస్తే గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉండి, నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం బేస్తవారిపేటలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల వైసీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజవంతం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బి. వెంకటరాజయ్య, మండల అధ్యక్షుడు కొండా రఘునాధరెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై శిక్షణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం పోలింగ్ అధికారులకు మండల స్థాయిలో ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కే. గోపాలకృష్ణ ఈ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పిఓలు, ఏపీవోలు కాకుండా ఇతర పోలింగ్ అధికారులకు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. తదుపరి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయిస్తామని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్‌కే మీరావాలి, ఎంఈఓ శ్రీహరి, డిప్యూటీ డీఈవో అనిత రోజు రాణి, ఈఓటి. వెంకరెడ్డి, హెచ్ఎం పీ రామారావు ఉపాధ్యాయులు స్వప్న రాజు, శ్రీనివాసరావు, రామాచార్యులు, మాధవి లత, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మహిళా సాధికారత

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రవేశపెట్టిన మహాశక్తి ద్వారా మహిళా సాధికారత సాధ్యమని టీడీపీ మండల నాయకులు అన్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పెదఇర్లపాడు పెద్ద చెర్లోపల్లి నేలపాటిపల్లి పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళాపురం ఎస్సీ కాలనీ వద్దిపాలెం గ్రామాలలో శంభారావం సూపర్ సిక్స్ మహాశక్తి మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. . మే 13న జరగనున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల రంగస్వామి నల్లబండ బజార్ రాచర్ల గేటు తదితర ప్రాంతాలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఈ ప్రాంతం వృద్ధి చెందాలంటే కాంగ్రెస్కు ఓటు వేయాలని పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలని మరియు వికలాంగుల పింఛన్లు 4000 నుండి 6 వరకు పెంచడం రైతుకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు మూడు సిలిండర్లు రైతు సబ్సిడీ 50శాతం అమరావతి రాజధాని పూర్తి చేయడం ప్రత్యేక హోదా అనేకమైన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పూర్వవుతాయని కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని కోరారు.

ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

- బాపట్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడీ శీలం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : దేశంలో ఇండియా కూటమి విజయం సాధిస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడు తుందని బాపట్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడీ శీలం అన్నారు. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామం కాపు కళ్యాణ మండపంలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శీలం మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులకు ఇండియా కూటమి అడ్డుకట్ట వేస్తోందన్నారు. లౌకిక వాద పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వామపక్షాల మద్దతుతో పోటీలో ఉన్న తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పాలపర్తి విజేష్ రాజును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి అవుతాయన్నారు. లౌకిక శక్తులకు ప్రజలు అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గం తన తండ్రి డేవిడ్ రాజును ఆపూర్వంగా ఆదరించిందన్నారు. ఇక్కడి నుంచే తాను కూడా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయనున్నట్లు తెలిపారు. వలసనేతలతో ఇక్కడి ప్రజలకు పెద్దగా ఒరిగేది లేదన్నారు. తన రాజకీయ భవిష్యత్తు సంత నూతలపాడు నియోజకవర్గంతోనే ఉంటుందని చెప్పారు. పరిచయ కార్యక్రమం అనంతరం పాస్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇంచుమించు 1000 మంది కార్యకర్తలు హాజరయ్యారు. ఇక వామపక్ష పార్టీల నాయకులు కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు.మాజీ శాసనసభ్యులు పాలపర్తి డేవిడ్ రాజు, కొండెపి నియోజకవర్గ నాయకులు శ్రీపతి ప్రకాశం, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దండేల కృష్ణ, దాసరి రవికుమార్, తుమ్మల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరి ఆదినారాయణ, ఎస్సీ సెల్ నాయకులు రాఘవులు, నాగులుప్పలపాడు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లూరి రమేష్, దేవరకొండ నాగేశ్వరరావు, స్వర్ణ కృష్ణయ్య, పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణలో ఓపీవోల పాత్ర కీలకం

- కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-గిద్దలూరు : పోలింగ్ నిర్వహణలో ఓపీవోల పాత్ర కీలకమని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ విధులను నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, పోలింగ్ అధికారులకు సూచించారు. సోమవారం గిద్దలూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గిద్దలూరు మండలానికి చెందిన ఓపీవోలకు నిర్వహిస్తున్న పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అదర్ పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పై పూర్తి అవగాహన చేసుకొని అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ విధులు నిర్వర్తించాలని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మే 13వ తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం లో భాగంగా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సెల్ఫీ దిగారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నాగాజ్యోతి, అధికారులు తదితరులు వున్నారు.

దద్దాల నారాయణను గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కోఆర్డినేటర్ చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హనుమంతాపురం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను మరియు ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు,ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. సీఎం జగన్ చేసిన మేలును చూసి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి,నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి,సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు, ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ,గురు ప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : పట్టణంలోని 12,13 వార్డులు కురిచేడు రోడ్డు లో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ అవ్వా పెన్షన్ వస్తుందా లేదమ్మా మనవరాలా అదేమిటమ్మా ఎందుకు రావడం లేదు విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ తీసేసారు. ముదనష్టపు జగన్ వచ్చాడు ..మా పెన్షన్లు పోయాయి అంటూ ఓ వృద్ధురాలు మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వద్ద మొరపెట్టుకుంది. పెన్షన్ల తొలగింపు పై పలువురు వృద్ధులు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన లక్ష్మి వచ్చేది మన ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం మీ ఇంటికి 4000 పెన్షన్ తీసుకొచ్చి ఇస్తామమ్మా ఈ మనవరాలును నమ్మమ్మా అంటూ పలువురికి భరోసాని ఇచ్చారు. ఇక కరెంటు కోత విద్యుత్ ఛార్జీల పెంపు డీజిల్ పెట్రోల్ పంపు తాగునీరు సాగునీటి పై ప్రజలు గొట్టిపాటి లక్ష్మికి వివరించగా మన ప్రభుత్వంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని. మీ అందరి సమస్యలు పరిష్కరించేందుకు ఒక డాక్టర్‌గా నేను దర్శిలో ఉండి సేవలందిస్తానని డాక్టర్ లక్ష్మి ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు 12వార్డు కౌన్సిలర్ నక్క చంద్ర రంగా, పట్టణ టిడిపి అధ్యక్షులు వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా

విశాలాంధ్ర-కనిగిరి : వాలంటీర్లు స్వచ్ఛందంగా పదిమంది సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని గొసులవీడు సచివాలయ పరిధిలో ఐదుగురు వంగ పాడులో ఇద్దరు చిన్న అలవలపాడు, యడవల్లి, దిరి సవరంలో ఒక్కొక్కరు చొప్పున విధులు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని కనిగిరి ఎంపీడీవో మహేష్ బాబుకు అందజేశారు.